క్లుప్తంగా

జె.డి.వలసలో ఆరోగ్యసురక్ష శిబిరం



శిబిరంలో వైద్యసేవలందిస్తున్న వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి

జామి: జగనన్న ఆరోగ్యసురక్ష రెండో విడతలో భాగంగా జె.డి.వలస గ్రామంలో జామి పీహెచ్‌సీ వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి ఆధ్వర్యం లో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 234 మందికి వైద్యులు సామ్రాజ్యలక్ష్మి, రజిత, నాగమణి వివిధ వైద్య పరీక్ష లు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్‌ప్రేమ్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నేత్ర వైద్యశిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ రత్న

జామి: మండలంలోని అలమండ బాపూ విద్యానికేతన్ స్కూల్‌లో ఆపాఠశాల కరస్పాండెంట్ లగుడు రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితనేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శంకర్‌ఫౌండేషన్‌కు చెందిన ఆప్తాలమిక్ వి.ఎస్.రత్న, సిబ్బంది కలిసి 60 మందికి కంటి పరీక్షలు చేశారు. 30 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. లగుడు రవికుమార్, ఎల్.అప్పలనాయుడు, క్యాంప్ కో–ఆర్డినేటర్ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



వ్యాసరచన పోటీలకు హాజరైన జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు

గజపతినగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు జూనియర్ కళాశాల వేదికగా 'ఓటును మించిన ఆయుధం లేదు, ఓటు ఆవశ్యకత' అనే అంశాలపై ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు అవగాహన కల్పించామని చెప్పారు. విజేతలకు ఓటర్ల దినోత్సవం రోజున బహుమతులు పంపిణీ చేయనున్నామని తెలిపారు.

కులగణన సర్వేలో అలసత్వం వహించొద్దు



సచివాలయ సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎల్‌డీఓ నిర్మలాదేవి

జామి: కులగణన సర్వేలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అలసత్వం వహించవద్దని డీఎల్‌డీఓ నిర్మలాదేవి సూచించారు. మండల కేంద్రం జామిలోని మూడు సచివాలయాల్లో మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. కులగణన సర్వేపై సిబ్బందిని ఆరా తీశారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట పంచాయతీ విస్తరణాధికారి శ్రీదేవి ఉన్నారు.

కోడి పందాల రాయుళ్ల అరెస్టు

బొండపల్లి: మండలంలోని బిళ్లలవలస గ్రామం పరిధిలో కోడిపందాలు ఆడుతుండగా నిర్వాహకులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై కె.లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు పందెం రాయుళ్లతో పాటు, 5 పందెం కోళ్లు, వారి నుంచి రూ.9850 నగదు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చెప్పారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువతి

గజపతినగరం: లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ డాక్టర్ బి.ఎస్.నరేంద్ర వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థాని క శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 30మంది యువత రక్తదానం చేశారు. అలాగే విజయనగరం ప్రేమ సమాజంలో 90 మంది వృద్ధులకు, కొత్తవలసలో 60 మంది మానసిక వికలాంగులకు భోజనాలు ఏర్పాటు చేశామని లయన్స్ క్లబ్ సభ్యురాలు లక్ష్మీనరేన్ తెలిపారు. లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ కుమార్, వైద్యులు అనిల్, దుర్గాప్రసాద్, జగదీష్, రెడ్డి పావని, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు వస్తేనే టీడీపీ నేతలు బయటకొస్తారు

- నిరంతరం ప్రజల్లో ఉండేది వైఎస్సార్‌సీపీ నాయకులే..
- 27న సీఎం జగన్ 'సిద్ధం' సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన



భీమిలిలో సభకు సంబంధించిన 'సిద్ధం' వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: టీడీపీ, జనసేన, ఇతర ప్రతిపక్షాలు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఎదురుగా వచ్చే ధైర్యం లేక, వారంతా ముసుగు దొంగల మాదిరిగా ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుడు వస్తే పగలు వచ్చినట్లు, చంద్రుడు వస్తే రాత్రి అయినట్లు, టీడీపీ నాయకులు జనంలోకి వస్తే ఎన్నికలు వచ్చినట్లు అని జనం చెప్పుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు వస్తే తప్ప ప్రజలు ఎక్కడున్నారో వారికి గుర్తు రాదన్నారు. కరోనా వంటి కష్టకాలంలో సైతం టీడీపీ నాయకులు ఎక్కడా కనిపించలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి ప్రజలకు కల్లబొల్లి మాటలు, అబద్ధాలు చెప్పేందుకు గ్రామాల్లోకి వస్తున్నారని అన్నారు. టీడీపీలో ఒక వార్డు మెంబర్ చేరిక వార్తను సైతం ఈనాడు పత్రికలోని మెయిన్ పేజీల్లో వేయించుకుని గొప్పగా చెప్పుకునే దయనీయ స్థితిలో ఆ పార్టీ ఉందన్నారు. టీడీపీకి ఓటర్లు, క్యాడర్ లేకపోవడంతోనే ఈ స్థితి దాపురించిందన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ హద్దులు, గ్రామాలు, నైసర్గిక స్వరూపం తెలి యని, విమానం దిగిన



మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

నాయకులు ఇక్కడ టీడీపీలో ఉన్నారని అన్నారు. వారిలా సూట్ కేసులో దుస్తులు వేసుకుని వచ్చి గెలిచి తిరిగి వెళ్లిపోవడం తమకు తెలియదన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవ చేయడమే తమకు తెలుసని అన్నారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా ఈనెల 27న భీమిలి నియోజకవర్గంలోని విశాఖపట్నం జాతీయ రహదారిలో మూడు కోవెళ్ల ఎదురుగా సీఎం జగన్ 'సిద్ధం' పేరిట బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసభకు ప్రతీ గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

దేశంలోనే ఏపీ ఆదర్శం.....

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు. రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరగనున్నాయని చెప్పారు. కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పనిచేసి మరోసారి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. పలాస నియోజకవర్గ పరిశీలకుడు కె.వి.సూర్యనారాయణరాజు, చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, కరిమజ్జి శ్రీనివాస నాయుడు, పతివాడ రాజారావు, మీసాల విశ్వేశ్వర రావు, వాకాడ శ్రీనివాసరావు, కొణిశ కృష్ణం నాయుడు, పొన్నాడ కుమార్, శీర అప్పల నాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, కోట్ల విశ్వేశ్వరరావు, తాడ్డి కృష్ణారావు, బూర్లె నరేష్ పాల్గొన్నారు.

థాంక్యూ సీఎం సార్

చీపురుపల్లి: డ్వాక్రా సంఘాల సభ్యుల ఖాతాల్లో వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా నాలుగో విడత నిధులను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జమచేసిన సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో సీఎం జగన్ చిత్రపటానికి స్వయం సహాయక సంఘాల సభ్యులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. లబ్ధిదారులు థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.



రామలింగాపురంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ

అలాగే మండలంలోని రామలింగాపురంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, సర్పంచ్ పార్వతమ్మ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఘనంగా నేతాజీ జయంతి



చీపురుపల్లి: జి.అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో నేతాజీకి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



గజపతినగరం: నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

చీపురుపల్లి: స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని జి.అగ్రహారం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జగన్నాథం అన్నారు. ఆపాఠశాలలో ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ తదితరులు ఉన్నారు.

గజపతినగరం డిగ్రీ కళాశాలలో..

గజపతినగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ ఆధ్వ ర్యంలో మంగళవారం నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ పద్మలత, అధ్యాపకులు విజయదుర్గ, మోహన్‌రాజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సేవలు



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, నాయకులు

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు ఇంటి ముంగిటకే అందుతున్నాయని గజపతిన గరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. కొఠారుబిల్లిలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను మంగళవారం ఆయ న ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను సులభతరం చేశారని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకతీతంగా సంక్షే మ పథకాలు అందిస్తున్నారన్నారు.టీడీపీ పాలనలో పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలకు లంచం ఇచ్చుకోవాల్సి ఉండేదని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభు త్వంలో లంచాలకు తావులేదని, పథకాల కోసం ఎవరి సిఫార్సులూ అవసరం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని, వీ టి కోసం గతంలో రైతులు మండల,జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. వైఎస్సార్ విలేజ్ క్లినిక్ లు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, సర్పంచ్ వేమలి రమణమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రంధిరామునాయుడు, నాయకులు నారాయణమూర్తిరాజు, పి.నారాయణ మూర్తి, కె.కొండలరావు, లచ్చిరెడ్డి కృష్ణ, ఎంపీడీఓ భవాని, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్ సభను విజయవంతం చేద్దాం

- ఈనెల 27న భీమిలిలో సీఎం జగన్ బహిరంగ సభ
- వైఎస్సార్‌సీపీ క్రియాశీలక సభ్యులంతా సభకు హాజరు కావాలి
- పార్టీ విస్తృతస్థాయి సమావేశాల్లో ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస :కొత్తవలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట/కొత్తవలస: విశాఖపట్నం జిల్లా భీమిలి సమీపంలో ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న ఎన్నికల శంఖారావం బహిరంగసభకు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతున్నారని, ఈసభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎల్.కోట మండలంలో గోల్డ్ స్టార్ జంక్షన్ సమీపంలోని వెంకటసాయి కల్యాణ మండపంలో, కొత్తవలస మండలం అర్ధన్నపాలెం సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశాలను మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ సీఎం సభకు గ్రామాల్లోని క్రియాశీలక సభ్యులంతా తరలిరావాలని కోరారు.ఎన్నికల సమయం వచ్చిందని ప్రతి ఒక్కరూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఎల్.కోట, కొ త్తవలస మండలాల పార్టీ కన్వీనర్లు గుమ్మడి సత్యనారాయణ,ఒబ్బిన నాయుడు, ఎల్.కోట జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎల్.కోట, కొత్తవలస ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు, నీలంశెట్టి గోపెమ్మ, రెండు మండలాల



శృంగవరపుకోట: ఎస్.కోట సమావేశానికి హాజరైన మండల వైఎస్సార్‌సీపీ నాయకులు

జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు యడ్ల కిశోర్, బొంతల వెంకటరమణ, కొత్తవలస పీఏసీఎస్ అధ్యక్షు డు గొరపల్లి శివ,ఎల్.కోట వైస్ ఎంపీపీలు ఆవాల శ్యామల, ఎం .శ్రీనురాజు, నాయకులు గుమ్మడి స్వాతికుమారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి సాయం అందించాం

శృంగవరపుకోట: ప్రతీ కుటుంబానికి సాయం అందించిన సర్కారు దేశంలో ఎక్కడైనా ఉందంటే అది జగనన్న సర్కారు మాత్రమేనని, ఇదొక్కటి చాలు మనం రానున్న ఎన్నికల్లో గెలవడానికి అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు చెప్పారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో నిర్వహించనున్న సీఎం జగన్ ఎన్నికల శంఖారావ సభను అంతా కలిసి విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వలంటీర్లు, గృహసారథులు, యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అల్లు సుధీర్‌ను అభినందించి, నాయకులకు పరిచయం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రహ్మాన్, నాయకులు వాకాడ రాంబాబు, కె.వెంకటరావు, ఎస్.చంద్రరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు క్రీడాపరికరాలు అందజేత



గుర్ల: క్రీడాకారులకు కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



చీపురుపల్లిరూరల్(గరివిడి): విజేతలకు క్రీడాసామాగ్రి అందజేస్తున్న నాయకులు

గుర్ల: 'ఆడుదాం–ఆంధ్రా' మండలస్థాయి పోటీల్లో విజయం సాధించిన జట్టుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు క్రీడాపరికరాలను మంగళవారం అందజేశారు. పురుషులు, మహిళల విభాగాల్లో వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారిని అభినందించారు. నియోజకవర్గస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఎంపీడీఓ కల్యాణి, ఈఓపీఆర్డీ గాయత్రి పాల్గొన్నారు.

గరివిడిలో..

చీపురుపల్లిరూరల్(గరివిడి): మండల స్థాయి 'ఆడుదాం–ఆంధ్రా' కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన కొండపాలెం సచివాలయం–3 జట్టును జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు గరివిడి ఎంపీడీఓ కార్యాలయం వద్ద మంగళవారం అభినందించారు. అనంతరం క్రీడా సామగ్రి అందజేశారు.కొండపాలెం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఎలకల అప్పలనాయుడు, లెంక శ్రీరాములు, పి.కుమార్, అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

మెంటాడ(గజపతినగరం రూరల్): ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ గార తవుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా మండలంలోని కెంగువ గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు వివిధ వైద్యపరీక్షలు చేయగా...అవసరమైన వారికి ఉచితంగా మందుల కిట్లను జెడ్పీటీసీ అందజేశారు. మండల వైఎస్సార్‌సీపీ



వృద్ధులకు మందుల కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ తవుడు

నాయకుడు బెల్లాన త్రినాథరావు, స్థానిక నాయకులు లెంక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సంబరాలు

చీపురుపల్లి/గజపతినగరం/ కొత్తవలస: అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో మంగళవారం వారు సంబరాలు నిర్వహించు కున్నారు. 42 రోజులుగా సమ్మెచేసిన సిబ్బంది సమ్మెను విరమించి విధుల్లోకి చేరారు. జూలై నుంచి వేతనాల పెంపు, సమ్మె కాలంలో జీతాల చెల్లింపు తదితర డిమాండ్లను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడంతో చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, గంట్యాడలో కేక్‌లు కట్ చేసి విజయోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



చీపురుపల్లిలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల మధ్య కేక్ కట్ చేస్తున్న సంఘ నాయకులు

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

చీపురుపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు విద్యారంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ చెప్పారు. మండలంలోని రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ఎడ్యుటెక్ బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థులకు దీటుగా అన్ని అంశాల్లో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, డిజిటల్ విద్యాబోధన అమలు చేస్తున్నారని చెప్పారు. సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, హెచ్‌ఎం గొర్లె పద్మావతి, ఉపాధ్యాయులు రఘురామయ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ

పాఠశాల సందర్శన



మధ్యాహ్న భోజన వంటకాలను రుచిచూస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావు

దత్తిరాజేరు: మండలంలోని ఇంగిలాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి. కాంతారావు, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడుతో కలిసి మంగళవారం సందర్శించారు. మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూశారు. వంటలను రుచికరంగా చేయడంతో నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులకు యూనిఫాం, బ్యాగులు, పాఠ్య,నోట్ పుస్తకాలు, బూట్లు అందజేయడంతో పాటు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా రోజుకో మెనూతో భోజనాలు అందిస్తున్నారని చెప్పారు.

• కారుణ్య నియామకం



వెంకటగోపీనాథ్‌కు వీఆర్‌ఏ నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: మండలంలోని మరుపల్లి గ్రామంలో వీఆర్‌ఏగా పని చేసిన తుపాకుల రమణ గత ఏడాది డిసెంబర్ 25న మృతి చెందారు. ఆయన కుమారుడు వెంకట గోపీనాథ్‌కు కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వం అదే ఉద్యోగం ఇచ్చింది. సంబంధిత నియామకపత్రాన్ని వెంకట గోపీనాథ్‌కు మండల కేంద్రంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మంగళవారం సాయంత్రం అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు, తహసీల్దార్ అరుణకుమారి, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ మురళి, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ రెడ్డి పద్మావతి, నాయకులు గెద్ద రమేష్ నాయుడు, బెల్లాన త్రినాథరావు,మండల సురేష్, సామంతుల పైడిరాజు,మహదేవ్ రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



